వందనమిదె ఓ మాతా
జయభారత జననీ
వందనమిదె వందనమిదె
జయ జననీ మాతా

౧. వందనమిదె దేవి
శుభదాయని మాయమ్మ
జగజ్జనని మాతా
మహిషాసురమర్ద్దిని దేవి

౨. అంబా జగదంబ
త్రిపురాంబ గిరికుమారి
దుర్గ కామేశ్వరి
కల్యాణి సావిత్రి
త్రిభువని భారతి
ఉమారాణి పార్వతి

౩. భారత భువి కన్నతల్లి
రత్నగర్భ శ్రీమాలిని
సింధురాణి కాత్యాయని
జయ వాణి భారతి